

కొండమీద నాగులేరు. కొండకింద రామావురం. కొండపాదాల దగ్గరే అమ్మతల్లిగుడి. నాగులమ్మతల్లి అంటే ఊరందరికి చెప్పలేనిభక్తి. కొండేమో నాగుపాము తోకలా ఊరు చుట్టేసింది. లోయలో ఊరు. ఊళ్లోవాళ్లవి అంతకన్న లోతయిన గుండెలు. కొండమీద నుండి ఏరు ఒక్క దూకు దూకుతుంది. దూకి అమ్మవారి

# నాగులేరు నవ్వింది

**ఏళ్లుమారినా ఊళ్లు మారటంలేదు. ఊళ్లలో మనుషులు మారినా నమ్మకాలు మారటంలేదు. మూఢనమ్మకాల ఉచ్చుల్లో బిగిసిన పెద్దలు పెంచుకున్న కక్షలు, నవతరానికి ఉరితాళ్లు అవుతున్నాయి. అందుకే నవ్యతకు నాంది పలకలేక, బ్రతుకే భరతవాక్యం చెప్పుకుంటున్నారు.**

ఎస్. సర్వేశ్వరరెడ్డి

గుడిదగ్గిర కింద పడి లేచి ఒళ్ళు విరుచుకొని ఊరువక్కనుండి జరజరా వెళ్లిపోతుంది. కొండమీద ఏరు ప్రవహించినంతదూరం, ఏటికిరువేపులాదట్టమయిన సరుగుడుచెట్ల వరసలు. ఆ చెట్లవరసలలో కాలనాగుల నివాసం. ముప్పొద్దులు విషనాగులు తారట్లాడుతూ బుసలు కొడుతూనేఉంటాయి. గుండెఉన్న మొగవాడుకూడా అటు వెళ్లడు. వెళితే ప్రాణాలతో తిరిగిరాడు. నాగులు నివాసం చేసుకున్న ఏరు కనక ఆ ఊరువాళ్లంతా దానిని నాగులేరంటారు. నాగులేరంటే ఊరందరికీ ప్రాణం.

నాగులేరు సరిగా కింద పడి ఒళ్ళు విరుచుకొనేచోటునే నాగులమ్మ గుడి. గుడి వెనకాలనే పెద్ద రావిచెట్టు, దానిని పెనవేసుకొని పెద్ద వేపచెట్టు ఉన్నాయి. ఎప్పుడో రామినాయుడి ముత్తవ్వ ఆ రెండుచెట్లకీ పెళ్లి చేసిందిట. అదేనాటి మాటో. అప్పుడు ఊళ్లో పట్టుమని పదికొంప లుండేవట. పెళ్లి చేసిన వాళ్ళు పోయినా, చెట్లు పెరిగాయి. ఊరూ పెరిగింది. కాని ఊళ్లోవాళ్ల మనసులుమాత్రం చిన్నవయి పోయినాయంట. ఈ మాట బడి చావిడిదగ్గిర కూర్చొని పదాలాడుకొనే ఈరయ్యతాత చెపుతూంటాడు.

అసలు ఆ ఊళ్లో తాతలనాటినుండీ రామినాయుడి కుటుంబంవాళ్లదే పై చేయంట. గిరి గీస్తే దాటటానికి ఈలుండేది కాదట. రామినాయుడి తాత అంత కట్టుగా ఊరు నడిపించాడట. ఆళ్ల అయ్యమాత్రం తక్కువోడా, మాట కాదన్నవాడి తల మరునాడు నాగులేటిలో తేలుతూ కనబడేదట! ఆడదేటి, మగోడేటి మాట కెదురుచెప్పి ఎరగరట! ఆ మాటకొస్తే మొన్నమొన్నటిదాకా రామినాయుడు ఆళ్లిద్దరికన్నా ఊరిని బాగానే ఏలాడు. రామినాయుడి మాటంటే న్యాయశాసనమే.

అయితే కాలం ఒకలాగే ఉంటదా? ఈమధ్య ఎంకినాయుడి బెడద ఎక్కువయిపోయింది. ఆడితలోళ్ళు ఏమీ ఎక్కువయినోళ్ళు కాదు. ఎంకినాయుడు ఏవో దొంగయాపారాలు చేసి బాగా నాలుగు రాళ్ళ పోగెట్టాడు. అక్కడే వచ్చింది చిక్కంతాను. సంపాదించుకున్నవాడు సుఖపడితినకరామినాయుడితో పోటీపడ్డాడు. ఎవరయినా "ఎందుకు, ఎంకినాయుడూ, ఈ పోటీలు? తాతలనాటి నుండి ఈ ఊరు ఆళ్ళే ఏలేరు. ఇప్పుడుకూడా ఆడినే ఏలుకోనిస్తే పోలే!" అంటే ఎంకినాయుడు తల ఎగరేసి తుపుక్కున ఉమ్మి "ఏఁ... ఈ ఊరు ఆడి అబ్బసొమ్మా? ఈ ఊరోళ్ళందరూ ఆడికాలకాడుండే నాక్కటులా? కండున్నోడు కలిమున్నోడు ఏలాలిరా" అంటాడు.

ఈమధ్య మరీ అన్యాయంగా ఉంది. ఈ ఇంటి మీది కాకి ఆ ఇంటిమీద వాలటానికి ఈలులేదు. రామినాయుడి ముఠావాళ్ళు ఎంకినాయుడి గ్రూపోళ్ల మీద విరుచుకుపడుతున్నారు. ఆళ్ళు ఈళ్లని చూస్తే ఇరగపెట్టుకొని పడుతున్నారు. ఊరు రెండు ముక్కలయిపోయింది. పదిరోజుల వెనక, ఉన్నట్టుండి ఊళ్లో చిన్నబుల్లోడు కనబడటం మానేసేడు. రెండురోజులు పోయాక నాగులేటిలో గుర్తుపట్టలేని శవం ఒకటి తేలుతూ కనబడింది. అప్పుడు తెలిసింది చిన్నబుల్లోడు ఏమయిందీను. చిన్నబుల్లోడంటే రామినాయుడి చెప్పుకింద మసిలే మనిషి. ఆడో సందేళ చిత్తుగా తాగి ఎంకినాయుడి ముఠాలోని మూరిగాడి పెళ్లం వెంగట్టుకున్నాడట. ఆ తరవాతే చిన్నబుల్లోడు మాయమయింది. అది జరిగిన మరో రెండురోజులకే నాగులేటిలో మరో గుర్తుతెలియని శవం కనబడింది. ఆనాటినుండీ మూరిగాడు ఏమయిందీ తెలియటం లేదు. చీకటి ముసురుకొంటే బయటకి రావటానికి ఎవరికీ గుండెలు చాలటంలేదు. అసలు ఈ ముఠాలు పెరిగాక ఊరు ఊరంతా సొరాకంపు కొడుతూంది. ఎప్పు డేమవుద్దోనని అందరికీ గుండెలు గుబగుబలాడుతున్నాయి.

* * *

ఎలాగో వానాకాల మెల్లింది. ముసుర్లు తగ్గి మంచు పడటం మొదలయింది. ఉన్నట్టుండి ఊరు గొల్లుమంది. ఎక్కడ చూసినా కుతకుతలాడుతూంది. ఈమధ్దిన బడి చావిడికాడ ఈరయ్యతాత మరీ ఇదయిపోతున్నాడు. ఈరయ్యతాతంటే తాతలనాటోడు. ఎండిపోతున్న పండుటాకు. నా అన్నోళ్ళు ఎవరూ లేరు. ఎప్పుడు కాస్త గంజి తాగుతాడో, తొలికోడి కూసిన ఏళనుండి బడి చావిడిఅరుగుమీద కూకొని తత్త్వాలు పాడుకుంటూ ఉంటాడు. తాతంటే అందరికీ తాతే. పిల్లలు ఎగతాళి చేస్తూంటే తాత ఎప్పుడూ మురిసిపోతూండేవాడు. అలాటి ఈరయ్యతాత మొగంలో ఈమద్దెన అసలు నవ్వే లేదు. ఎక్కడో సూన్యంలోకి శూస్తుంటాడు. తాత మొగంనిండా ఇచారమే. ఉండుండి ఓ పదం ఆడతాడు. అందులోనూ ఇచారమే. నలుగురూ దగ్గిర కూకుంటే తాతకళ్లల్లో నీళ్ళొట్టుకుంటున్నాడు. "ఏటి, తాతా, నీకిచారమేటి?" అంటే మాటలాడడు. ఎప్పుడూ ఏదో మూగబాధ. ఎవరికీ చెప్పడు.

ఓనాడు నలుగురూ కలిసి తాతని నిలదీసి అడిగారు. తాత చెప్పలేక చెప్పాడు: "ఈ ఊరికేదో శని పట్టిందిరా. ఈ ఏడు వానలేయి? నాగులేరు నిదరోతూందిరా. నాగులేటికాడ నల్లసరపాలబుసలు ఎక్కువయిపోయాయి. ఏటి హోరు ఏడుస్తున్నట్లే ఉంది. మునపటి గలగల లేయిరా! నాగులేరు పొంగి అమ్మ పాదాలు తడవాలి,. లేకుంటే ఊరి కరిట్టమే. ఈ ఏడు ఆ తల్లి పాదాలు తడవలేదు. ఊరుసరవనాశనమయిపోద్ది." ఆమీద తాత గొంతు పూడిపోయి మాటలు రాలేదు.

కూకున్నవాళ్లలో ఎవరో కుర్రాడు "ఏటి, తాతా, నీది మరీ ఇడ్డూరం. నాగులేటికీ నాశనానికీ ముడేటి? తల్లి పాదాలు తడవకుంటే ఊరు నాశనమవుద్దేటి?" అన్నాడు.

"నీకు తెలవదురా, బుల్లోడా, నాగులేటి నీరు అమ్మ పాదాలు ముట్టకుంటే అరిట్టమేరా. నా చిన్నతనంలో ఇలాగే అయిందిరా. ఒకేడు వానలు పడక నాగులమ్మ తల్లి పాదాలుని నాగులేరు ముట్టలేదు. అంతే...ఆ ఏడు జాడ్యాలతో ఊరు సగం తరిగిపోయింది." మళ్లీ తాత గొంతు పూడుకుంది. కొంచం తమాయించుకొని "పాపిష్టి జలమంరా నాది. ఇంకేటి చూడనానికి బతికున్నానో. ఆ యమ్మ నన్ను మింగి ఊరును గాసినా బాగుండును. అయినా ఊరు దరమం తప్పిందిరా. ఆ నాగులమ్మతల్లే ఊరు కాపాడాల" అంటూ నిట్టూర్చి తాత "తల్లియు, దండ్రివి నీవే ..." అంటూ తత్త్వాలలోకి నెమ్మదిగా జారిపోయాడు.

తాతమాటలు యిన్నకాడనుండి ఊళ్లోవాళ్ల గుండెలు ఎవరో పట్టి పిసుకుతున్నట్లుగా ఉంది. తాత చెప్పింది నిజమే. నాగులేరు నిదరోతున్నట్లే ఉంది. ఇదివరకు ఏటిఒడ్డున నిలబడి చూస్తుంటే వయసులో ఉన్న పిల్ల గంతులేస్తున్నట్లే ఉండేది. చలకారు నాగులు జరజరలాడుతున్నట్లే ఉండేది. ఇప్పు డేదున్నాయి ఆ గలగలలు? వాగు చిన్నబోయింది.

ఇది ఇలా ఉండగా వారం రోజులనుండి గణాచారి సాంబయ్యకి నాగులమ్మతల్లి రోజూ పూనకం అవుతూందంట. పూనకంలో ఆ యమ్మ ఆవేశం చూస్తుంటే పాణాలు ఎగిరిపోతున్నాయి. గుగ్గిలం గుప్పున పోగేసి, వేపరొట్ట ఇచ్చుకుని ఇసురుతూంటే "ఓరి సాంబన్నాయి, నన్నీ ఊరోళ్ళు చిన్నచూపు చూశార్రోయి. ఏడు తరాలనుండి ఊరును కాస్తున్న దేవత్నోయి. మూడేండ్లనుండి నా సంబరాలు మూలనబెట్టారు. నేనింక ఊరుకోను. ఈ ఊరున్న వల్లకాడు చేసేస్తాను" అని ఆవేశంతో పలుకుతుంది. రోజూ ఇదే గొడవ. ప్రతిరోజూ పూనకమే. నిశిరేత్తిరికాడ ఈరుల్లో గళ్ళుగళ్ళుమని గజ్జెలమోతలు వినబడుతున్నాయట. నెత్తిమీద పెద్ద జ్యోతి పెట్టుకొని రాత్రుళ్ళు తల్లి తిరుగుతూందని ఇనికిడి.

"నాగులేరు ఏడుతూంది, అమ్మ పాదాలు తడవలేదు, అమ్మ కాగ్రహం వచ్చింది, ఈరయ్యతాత ఏటోలాగుంటున్నాడు, "ఊరు కరిట్టం బట్టుకుంది." ఎక్కడ జూసినా ఇవే మాటలు. ఏ సెణాన ఏమవుద్దోనని గుండె లదిరిపోతున్నాయి, ఎవరినోట విన్నా. "తల్లో, ఈ తప్పు గాయి. నెల దిరిగి సంకురాతిరి వచ్చినాకా, నీ జాతర చేసుకుంటాము. సన్నబియ్యం కూడొండి, నల్లమేకలు బలి ఇచ్చుకుంటాము. పిల్లాపాపని గాయి" అని లెంపలు వాయించుకొని నాగులేటి ఒడ్డున నాగులమ్మ గుడిముందు మోకరిల్లిపోయి మొక్కులు మొక్కు

కుంటున్నారు.

పిల్లాపాపకి కంటిమీద కునుకు పట్టడంలేదు. పెద్దోళ్ళకి పాణాలే ఎగిరిపోతున్నాయి. దీపం ముట్టించి నాకా బయటికి పోవాలంటే ఒక్కళ్ళకికూడా దమ్ములు చాలడంలేదు. మలికోడి కూసేఏళన ఈరయ్యతాత పదం ఇనబడితేగాని పొలం పోవటానికి ధైర్యం చిక్కటం లేదు. అర్ధరాత్రి సమయాన ఆకు కదిలితే గుండెల్లో కలుక్కుమంటూంది. ఒక రేత్తిరికాడ కుక్కలు మూలుగుతున్నాయి. మొన్నమటుకు మొన్న పదారేళ్ళ గొడ్లకాడ కుర్రోడు రెండామడలు నడిసెల్లి మలాట బైస్కోపు సూసొత్తూంటే, పొలిమేర దగ్గిరున్న చింతతోపులో ఎవరో ఈపుమీద సరిచినట్లయిందట. అంతే, అక్కడనే దోసెడు రక్తం కక్కుకొని పాణాలు ఇడిసాడంట.

చలి ఎముకలు కొరికేత్తూంది. సంకురాతిరి దగ్గిర పడుతూంది. అమ్మగుడికి అలంకారాలు మొదలయినాయి. ఊరు ఎల్ల పులుముకుంటూంది. ఈ ఏడు అమ్మ జాతర మోతెక్కిపోవాల. ఉన్న జనం బతికిపోవాల.

• •

ఇక సంకురాతిరి వారం రోజులుకూడా లేదు. ఆ రోజు పున్నమిరాతిరి. పిండి ఆరబోసినట్లు వెన్నెల. ఎన్నెల ఎలుగులో నాగులమ్మగుడి కొత్త రంగులతో మెరిసిపోతూంది. గుడికి అల్లంత దూరాన దట్టమయిన నల్ల తుమ్మలతోపు. తోపుమధ్యన నల్లని పెద్ద రాతిబండ. బండపక్కన చక్కని చిన్నోడు. చిన్నోడి మొగం చూత్తే మొగాడికయినా ఒళ్ళు పులకరిత్తది. ఆడదయితే మంచుబొమ్మలా కరిగిపోతుంది. ఎన్నెల ఎలుగులో చిన్నోడి మొగం చెందరబింబంలాగే ఉంది. మిన్నాగులు మసిలే ఏలది. అయినా చిన్నోడికి భయమే లేదు. ఎవరికోసమో ఎదురుచూత్తున్నాడు. నల్లతుమ్మల నీడలు తల ఇరబోసుకున్న దెయ్యాల్లాగ ఉన్నాయి. నాగులేటి ఓరు గుయ్యిమంటూంది. దూరాన నీడలో ఎండుటాకులు గలగలలాడినాయి. ఎతుకుతున్న కళ్ళు తళుక్కున మెరిసినాయి. దూరాన కాళింది వస్తూంది.

• • •

కాళిందంటే ఎంకినాయుడి ఆడకూతురు. అమ్మ వరాన బుట్టింది. అందాలబొమ్మ. అందాల చెందురుడే కాళింది అందానికి చిన్నపోతూంటాడు. కాళింది చూపుల్లో మత్తుకి ఎంత మొగాడయినా చిత్తయిపోతాడు. చుక్కల చీరగట్టి సిగలో సన్నజాజులు తురిమిందంటే కాళింది అందం చూడటానికి ఎయ్యికళ్ళు చాలవు. పిల్ల కళ్ళు ఇష్ణుచక్రాలే. చూపు ఇసురుతే చిత్తు. ఎన్నుంటే నేటి? జలమ ఇచ్చిన తల్లి పురిటిలోనే కన్ను మూసిందాయే! ఎంకినాయుడే ఎత్తి పెంచాడు.

• • •

ఆరునెలలనాడు ఏరువాక పున్నమికి పందాలు జరిగినప్పుడు చంద్రంమావను చూసింది. చంద్రం మావంటే బండకాడ కూకున్న బాలచందురుడే. రామినాయుడి కొడుకు. ఒక్కగానొక్క నలుసు. వయసులో ఉన్న చిన్నోడు. నూనూగు మీసాల సొగసు. తొలి యవ్వనం సుళ్ళు తిరుగుతూంది. తిరిగి తిరిగి ఉరకలేస్తూంది. కోటేరంటి ముక్కు. కోడెకారు వయసు. కండలు తిరిగిన మనిషి. గుండెఉన్న మొగోడు. చూసినోళ్లని చూపులతోనే మింగేస్తాడు.

ఆ రోజు చంద్రంమావ ఇసిరిన ఈటె రంయి మని గాలిలో దూసుకుపోయింది. మావ చూపులు కాళింది గుండెల్లోంచి దూసుకెళ్లినాయి. మూడు గుళ్ళ రాయిని మట్టిబెడ్డలా విసిరేశాడు. ఇసిరినోడు ఊరుకోక ఓరగా మూలనున్న కాళిందిని చూశాడు. కాళింది ఆ చూపులతో ఏటో అయిపోయింది. మన సెట్టాగో అయింది. దించిన తల, సిగ్గుతో ఎత్తలేక పోయింది. కాళిందికి మావ మొగంలో కోటి సూరీడుల ఎలుగు చూసింది.

• • •

అది జరిగిన వారం రోజులవరకూ ఇద్దరికీ మనసు మనసులో లేదు. తరవాత ఓనాడు ముని చీకటివేళ కాళింది తల్లిగుడికాడికి ఎళ్లొత్తుంటే చంద్రంమావ ఒంటిగా కాళింది చెయ్యి పట్టుకున్నాడు. కాళింది వెన్నలా కరిగిపోయింది. మావ ఒడిలో ఇమిడిపోయింది. ఆ సెణాన ఇద్దరిలోనూ కోటి జనమల అనుబంధం ఏర్పడింది. మనస్సుల్లోని భావాలు బయటపడినాయి. మావ కాళిందిని మరింత దగ్గిరగా తీసుకుని చెవిలో "కాళిందీ, నిన్ను ప్రేమిస్తున్నా" నన్నాడు. కాళిందికి మాటలు రాలేదు. వెనుదిరిగి పరుగుపరుగున అమ్మ పాదాలమీద పడ్డది. "అమ్మ పాదాల ఆనగా నీ దాన్ని" అంది. ఆ మాట విన్న మావ మురిసిపోయాడు.

• • • •

ఆ రోజునుండి ఈ రోజువరకూ మరల మనసు విప్పి మాటలాడుకోవాలంటే ఈలు చిక్కలేదు. రామినాయుడికీ, ఎంకినాయుడికీ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. దానితో యవహారం అసలే బాగుండలేదు. ప్రేమించుకున్నోళ్ల మనసులు పరి పరివిధాల పోయినాయి. అవతలోళ్ళు, ఇవతలోళ్ళు కత్తులు నూరుతూంటే తమకి మనయ్యేదేనా? ఆ తల్లే తమని కాపాడాల. లేకుంటే అక్కడే పాణాలు ఇడిసెయ్యాల.

మావ కళ్లబడ్డాక కాళిందికి మనసు మనసులో లేదు. జాము పొద్దు ఉందనగా గొడ్లకాడ కుర్రోడిని పిలిచి "నిజంగా నీకు కాళింది దక్కాలంటే, ఊరు మాటుమణిగేవేళన, నాగులమ్మగుడికాడ తుమ్మ తోపులో కలుసుకో. మాట నిలిపి రాకుంటే, రేపు సూరీడు పొడిచేవేళకి యీ కాళింది నాగులేటిలో తేలుతూ కనబడుతుంది" అని రహస్యంగా కబురు మూటగట్టి పంపింది మావకు. ఆడేమో అమ్మ గుడి కాడ ఒంటరిగా కూకున్న మావ చెవిన వేసి పోయాడు.

మాట విన్న మావ అదిరిపడ్డాడు. చీకటి పడ్డాక ఇంటిలో ఎవరికీ తెలియకుండా పునుగు రాసి పట్టు చొక్కా ఏసుకున్నాడు. పాలేరుని పిలిచి వాడి చెవిలో ఏదో గుసగుసలాడి వాడి జోబిలో ఒక రూపాయి బిళ్ల వేశాడు. సరిగా ఊరు మాటుమణిగేవేళ రెండో కంటోడికి తెలియకుండా దొడ్డితలుపు తీసుకొని అమ్మగుడికాడ తుమ్మతోపు చేరుకున్నాడు.

• • •

చంద్రంమావను చూసిన కాళింది మొగం చందరబింబమయ్యింది. టక్కున వచ్చి అక్కున చేరింది. కాళిందిని బుజాలు పట్టుకుని కూర్చుండ బెట్టాడు. బండనానుకొని పడుకున్నాడు మావ. మావ గుండెలమీద తలపెట్టి పడుకుంది కాళింది. ఆకాశంలో ఎలిగిపోతున్న చుక్కలు లెక్కెడుతున్నాడు. కాళింది కొండమీద కూర్చొన్న చందమామను చూస్తుంది.

"రావేమోననుకున్నా, మావా." కాళింది నెమ్మదిగా అంది.

"మనసయినదానవు పిలిస్తే రాకుండా ఎట్టా గుంటాను?" మావ సమాధానం.

"పాణాలు తెగించి వచ్చినా! అయ్య చూసుంటే చీరేసి ఉండును!"

"నేనూ అంతే, కాళిందీ."

"మొగాడివి నీ కెందుకు, మావా, భయం? అది సరేగాని, మావా, నీకు నిజంగా నేనంటే మనసుందా? నా మొగం చూసి చెప్పు."

"అమ్మమీద ఆన. నా మాట నమ్ము. నా మనసం నీవే, కాళిందీ!"

"అట్టయితే మనసిచ్చినోడివి మనువుమాట ఎత్తవేం?"

"పిచ్చిదానా, మనువంటే మాటలేటి? తలోళ్ళ ఒప్పుకోవద్దూ."

"ఆళ్లొప్పుకోకుంటే మనువు జరగదా?"


## శ్రీరస్తు!

**కె. వి. ఏ. ఆచార్యులు**

ఈ ఉగాది శుభోదయమ్మున
వెలిగినది సౌభాగ్యదీపిక!
డెందమను నందన వనమ్మున
విరిసినది కల్హారమాలిక!

కోటి కోటి వసంతకంతుని
కాంతికిరణము లుల్లసిల్లెను!
నవోన్మేషిత ప్రకృతిలో అను
రాగవల్లులు పల్లవించెను!

విమల కమలాకరము లానం
దోత్సవముల ప్రతీకలయ్యెను!
పికశుకమ్ములు కూజితములఁ వ
సంతునికి స్వాగతము పల్కెను!

ప్రజల పెదవుల విరియబూచే
నగవులే నీరాజనములై
మనసు మనసున పరిమళించే
మల్లియలె ఆనందసిరులై.

ఈ ఉగాది జనాళికెల్లను
సౌఖ్యప్రదమై నెగడుగావుత!
భావిజీవిత సుప్రభాత మ
హోదయానికి నాందిగావుత!!

"అదికాదు, కాళిందీ, ఇష్టంలేని మనవాడితే ఆళ్లు మనల్ని బ్రతకనిస్తారా?"

ఒడిలోని కాళింది బుస్సుమని లేచింది.

"మొగాడివికాదా, మావా! మనసిచ్చినదాన్ని మాయ చేస్తావా?" కళ్లలో నీళ్లు నిలిచాయి.

"కాళిందీ, నా మాట ఇను. నువ్వు లేకుంటే నాకు బ్రతుకే లేదు. దేవుడి సాక్షిగా నిన్నే పెండ్లాడ్తా! అయితే ఈడకాదు."

"మరింకెక్కడేటి?"

"ఏ ఊరయినా వెళ్లిపోదాం. కన్నవాళ్లు కసాయోళ్లు. రెక్కాడితే డొక్కనిండద్దా?"

"ఇంత పిరికోడివనుకోలేదు, మావా! అనుకుంటే మనసిచ్చి మోసపోయేదాననుకాదు. ఈ గడ్డమీద పుట్టినోడివి కదూ! నాగులేటి నీరు తాగి పెరిగినోడివి కదూ! మీ యమ్మ పిరికిమందు పోసిందా? పారిపోయి పెళ్లాడితే మనువవుద్దా? కాళింది లేచిపోయిందంటుంది లోకం. మాట పడి నే బ్రతకలేను."

"తొందరపడుతున్నావు, కాళిందీ."

"తొందరపడటంలేదు. బాగా ఆలోచించే చెపుతుండాను. మనసుంటే మారగమూ ఉంటది. ఇష్టముంటే తల్లి గుడికాడ నలుగురిలో తాళిగట్టు. లేదంటే సంకురాతిరి ఎళ్లిన మరినాడు తల్లి గుడికాడనే బలైపోతాను." కాళింది నిశ్చయంగా చెప్పింది.

"మాటలతో యీ పెనిసరకు, కాళిందీ. జంకుగా మాటాడేనని చిన్నబుచ్చుకు. చంద్రంమావ శక్తి నీకు తెలియదు. బరిసె బల్లెం పట్టేనంటే ఊరు ఊరంతా వచ్చినా ఆపుతా. కొదమసింగడుకూడా అడుగు ముందుకు వెయ్యలేడు. నీ మాటే గానియ్యి. అమ్మమీద ఆనగా చెపుతుండాను. పండగెళ్లిన మరినాడు నీ మెడన తాళి మెరుస్తుంది. అడ్డమొచ్చిన వాళ్ల అంతం చూస్తాను. బ్రతికితే ఇద్దరం బ్రతుకుదాం. లేదంటే అమ్మ పాదాలచెంత ఇద్దరం చచ్చిపోదాం."

ఆ మాటలతో కాళింది మనసులో మల్లెలు పూచాయి. ఆనందం పట్టలేక మావయెదమీద వాలిపోయింది. "మావా, తల్లిపుణ్యాన జనమజనమలకూ నీ యెదమీద ఇలాగే వుండిపోవాల. ఎన్నని నీ కౌగిలిలో చుక్కనై మెరవాల." కాళింది మత్తుగా మాట్లాడుతూంది.

పిల్లమాటలు పూలబాణాలై మావ మనసున గుచ్చుకొన్నాయి. రక్తం ఉరకలేసింది. ఒళ్లంతా జియ్యమంది. చంద్రంమనను స్వాధీనం తప్పి కాళిందిని గట్టిగా బంధించేశాడు. దగ్గిరగా చేర్చుకొని చెక్కిలి మీద నులివెచ్చని ముద్దు పెట్టుకున్నాడు.

కొండమీది చందురుడు సిగ్గుపడి పోయాడు. సిగ్గుపడి కొండకిందికి జారుకొన్నాడు. చుక్కలు పక్కున నవ్వేయి.

• • •

ఎక్కడో సన్నగా కోడికూసింది. ఒడిలోని కాళింది ఉలిక్కిపడి లేచింది.

"ఊరులేచేవేళ — ఎల్లొస్తా, మావా."

"మళ్లీ ఎప్పుడొస్తావు?"

"నువు తాళిగట్టేవేలకి."

• • •

తెల్లారి ఊరు ఒళ్లు విరుచుకొని లేచింది.

గంగులు ఇసురిసురుగా ఎంకినాయుడి ఇంటికి వెళ్లాడు. గంగులంటే పులి. ఎంకినాయుడి కుడిభుజం. పగోడి గుండెల్లో బల్లెపుమొన. ఎప్పుడూ కళ్లు ఎర్రబడి ఉంటాయి. చిత్తుగా తాగి మత్తులో ఉంటాడు. గంగులంటే రక్తంతాగి పాణాలు తీసేరకం.

"ఏరా గంగులూ, తెల్లారకుండా పరుగెత్తుకొచ్చావు ఏటి విశేషం?" ఎంకినాయుడు అడిగాడు.

"దొరా, ఇసేసం ఏముంది మన పరువు మంట గలిసిపోయింది!"

"ఆ చెప్పేదేదో సరిగా చెప్పి చావరాదూ?"

"చెప్పటానికి ఏముంది? ఆ ఎదవనాయాలు రామినాయుడి కొడుకులేడూ చంద్రంగాడు. ఆడు మన కాళిందిని వలలో ఏసుకున్నాడు."

"ఆఁ ... ఏటిరా నువ్వు కూసేది?" మాటతో ఎంకినాయుడి కళ్లు జేవురించాయి.

"నేను కుయ్యటంకాదు దొరా, రెండు రోజులు పోతే ఊరంతా కూస్తది. ఆ తరవాత మనం ఊరిడిసి ఎళ్లిపోవాల. రాతిరి అమ్మగుడికాడ తుమ్మతోపులో ఈళ్లిద్దరినీ పట్టంగా జూసినా. ఆ ఎదవ పిల్లి పిత్తరనాయాలును ఆడనే పాతేసి ఉందును. నీ మాటకోసం నిలిచినా. ఇప్పుడయినా ఊఁ అను దొరా ఆడి తల తెచ్చి ఈడ పెడతా." మాటవిన్న నాయుడి తల తిరిగిపోయింది. సెనకాలం ఏదో ఆలోచించాడు.

"ఉష్! గుట్టుగా ఈ మాట నీ గుండెల్లోదాయి. రచ్చకెక్కితే ప్రాణాలు పోతాయి. అమ్మజాతర రానియ్యి. అప్పుడు చూద్దాం. . . . అన్నట్టు మరో మాట ఈ ఏడు జాతరలో అమ్మగుడికాడ ముందర మన పోతే తెగాల. కాదన్నోడిని కరకుకత్తికి బలి చెయ్యాలి. అటు సూరీడు ఇటుపొడిసినా జాతరలో మనదే పైచెయ్యి ఉండాలి. ఆ ఎదవనాయాళ్ల మీద ఒక కన్నేసి ఉంచు. పొరపాటు జరిగితే పాణాలువ్వుకుంటాను. జాగ్రత్త" అని గంగులును పంపి, చిందులు తొక్కుతూ నాయుడు ఇంట్లోకి వెళ్లాడు.

"ఏమే, కాళిందీ, రాత్రి ఎక్కడికి వెళ్లావే?" ఎంకినాయుడు హుంకరించాడు.

". . . . . . . . ." కాళింది నోట మాటలేదు.

"రాతిరి ఆ ఎదవతో తుమ్మతోపులో కులికేవు గదటే."

"మనసయినోడు ఎదవవుతాడా?" నెమ్మదిగా కాళింది నోరు విప్పింది.

"ఏ, సిగ్గులేదూ నలుసప్పుడు నీ యమ్మ పాణాలొదుల్తే, పెంచినందుకు ఇదా? పగోడి కొడుక్కి మనసిత్తావా? ఛీ ఎదవ జలమ."

"మనసిచ్చి మనువాడటం తప్పా అయ్యా? అట్టయితే నా గొంతు పిసికి చంపు."

"కాళిందీ, ఎదవమాటలు చెప్పకు. ఈ మనువయ్యేదికాదు. ఈ మాట నిలిచేదికాదు, కాదంటే బాకుతో నా గుండెల్లో గుచ్చి ఆడికాడికి పో. కాదని కాలుకదిపి ఇల్లు కదిలేవో విన్నాడిసి, నే నొడుసుకుంటా జాగ్రత్త!"

• • •



మేలి ముసుగు

ఫోటో—ప్రేమచంద్ గోస్వామి (జయపూర్)

ఆ నోటా ఈ నోటా ఎంకినాయుడి పథకం రామినాయుడికి తెలిసిపోయింది. రోషం కట్టలు తెగింది. ఈ దెబ్బతో తన ఆడో తేల్చుకోవాల. ఈ ఊరికి రెండు రాచరికాలు పనికిరావు. ఆరేడు తరాలనుండి నాగులమ్మగుడికాడ తమ పోతే తొలిబలి. ఈ ఏడు ఎంకినాయుడు ఆనవాయితీ మారుస్తాడట. ఆ పనే జరిగితే తను ఇక బ్రతకగలడా? తనకు చంద్రం కాళిందిని ప్రేమిస్తున్న విషయం కూడా తెలియక పోలేదు. అయితే తమ కారణం లేకుండానే ఊరుకున్నాడా? ఇదీ ఓ కాడికి మంచిదే! దాని మానం చెడి నాకా మనువు జరక్కుండా చూస్తే ఆ దెబ్బతో ఎంకినాయుడు అవమానంతో కత్తిమీద కొరిగి చావాలి! ఏదో ఆలోచించాడు. లేచి సివాద్రికి కబురు పంపాడు. సివాద్రి రామినాయుడి ముఠాకంతకూ నాయకుడు. ఏనుగంత బలంగలోడు. ఎవక పెద్ద పులి వచ్చి ఊరిమీద పడి పశువులను మనుషులను పొట్టన బెట్టుకొన్నప్పుడు, సివాద్రి మూడు మాపులు వరసగా కాపుచేసి మూడో నాటిరాత్రి ఒడిసి పట్టి పులి పాణాలు తీసినాడంట. అప్పటినుండి సివాద్రంటే అందరికీ సింగమే!

కబురందిన సివాద్రి రెక్కలు కట్టుకొనివచ్చి "పిలిచావా దొరా?" అని అడిగాడు.

"అవురా, ఇన్నావుగా ఆ ఎంకినాయుడిగాడి పిల్లాటలు! నాగులమ్మ జాతరనాడు ఆడిపోతునే మొదట బలి వేయిస్తాడట! పరువుపోనాకా పాణాలుండి లాభమేటిరా? ఏడు తరాలనుండి ఈ ఊరు నాది. ఈ నాడు ఆడు రాజ్యమేలతానంటే ఊరుకొంటామా? అంతు తేలిపోవాల."

"అంతా ఇన్నా దొరా! అరిచే కుక్కలయ్యి. అమ్మ జాతర రానియ్యి. నీకే తెలుస్తది. సివాద్రిని నమ్ముకుంటే చెడిపోయినోళ్లు లేరు. ఈ దెబ్బతో మళ్లా

ఏడు తరాలు నీ కెదురుండదు. ఎల్లొత్తా దొరా.'

• • •

మూడంటే మూడు రోజులుంది పండగ. భోగి పండగనాటి మాపటేళ నాగులమ్మతల్లికి సేవ జరుగుద్ది. పెద్దపండగనాటి రాతిరికే అంటే తెల్లవారితే కనుమపండగనగా జాతర. ఈ మూడు మాపులూ ఎప్పుడు తిరిగివస్తాయో. చుట్టాలోళ్లకీ పెట్టాలోళ్లకీ కబుర్లెల్లిపోతున్నాయి. రోజూ చుట్టు పక్కల ఊళ్లనుండి నల్లమేకపోతులు వచ్చి పడుతూనే ఉన్నాయి. ఊరంతా కోలాహలంగా ఉంది. ఆడకూతుళ్ళ పిండికొట్టే దంపుళ్లపాటలు, చిన్నపిల్లల జోలగపాటలూ వినబడుతున్నాయి.

రెండు మాపులు ఎట్టాగో గడిచినాయి. తెల్లవారితే భోగి. ఉన్నట్లుండి ఊరు గుప్పుమంది. మళ్లీ గుసగుసలు మొదలయ్యాయి. అసలు సంగతేమిటో ఎవరికీ ఖవరంగా తెలియదు. జాతరనాడు నాగులమ్మ గుడిదగ్గర ఏటో జరుగుతుందట. నమ్మలేక పోతున్నారు ఎవరూ. నిమిషానికో వార్త పాక్కి పోతూంది. సివాద్రి పట్టాకత్తులకీ, ఈటెలకూ పదునెట్టేత్తుంటే ఎవరో చూశారట. గంగులు గొడ్డుపిడిబాకులకు, బల్లాలకూ సాన బెట్టేత్తుంటే పిచ్చంగా చూసినా నంటున్నారింకొకరు. ఈ ఏడు అమ్మజాతరకు నరబలి జరుగుతుందిట. ఇలాగే ఎన్నో మాటలు ఊరంతా అట్టుడికినట్లు ఉడుకుతూంది.

చుట్టాలోళ్లకి ఊరు ఉపద్దరంగా ఉంది. ఎవరూ రావద్దని తిరుగు కబుర్లు ఎళ్లినయి. ఊరంతా చప్ప బడిపోయింది. బడిచావడికాడ ఈరయ్యతాత ఊరికే లోలోపల మురిగి పోతున్నాడు.అసలు తాతమనసు ఏం చెబుతుందో కాని ఈ మద్దెన ఇలాగే ఉంటున్నాడు. మొగంలో గూడుకట్టుకున్న ఇచారం.

కాళిందిని చూత్తుంటే కడుపు తరుక్కు పోతూంది. అన్నమయినా ముట్టడంలేదు. అయ్య తనను కాలు కదపకుండా ఖైదు చేశాడు. ఇంట్లో రోజూ ఇరవయి మంది కూర్చుని ఏటో రాసికాలాడు కుంటున్నారు. తనకేమీ తెలియనివ్వరు. మావ సంగతి అసలు తెలియటంలేదు. ఈ కసాయోళ్లు మావనేం చేస్తారో? అయ్య చెప్పినట్లు తన మనువు జరిగేదేనా? మావ దక్కకుంటే తను జీవించలేదు. ఏటేటో పిచ్చి ఆలోచనలు. అన్నీ కలిసి సాలీడుగూటిలా అల్లుకుపోతున్నాయి.

అక్కడ చంద్రానికి ఏమీ అంతు పట్టటం లేదు. అయ్య వ్యవహారం చూత్తుంటే అంతా అనుమానంగా ఉంది. తమ విషయం ఈ పెద్దోళ్లకి తెలిసిపోయింది. కాళింది కిచ్చినమాట తను ఏ మయినా సరే నిలబెట్టుకోవాలి. ఆ మాట కోసం తను చచ్చినా సరే!

• • •

ధళ్లున తెల్లారింది. భోగిపండుగ. ఎవరి మొగానా కళలేదు. ఏదో నెత్తికిన్ని నీళ్ళు పోసుకుని, కొత్తగుడ్డలు కట్టి, పప్పన్నం చేసుకొని పండగయిం దనిపించారు. ఆ రాతిరి అమ్మ సేవకూడా అంతంత గానే అయింది. ఇదివరకు అమ్మసేవ రోజున ఊరే గింపు లేవదీస్తే ఊరుఊరంతా కదిలివచ్చేది. జనాన్ని చూసి అమ్మ గరగ నెత్తుకున్న గణాచారి సొంబన్న మరీ ఊగిపోయేవాడు బడిచావడికాడ సరిగా గంట నిలిపేవోడు. ఈరయ్యతాత ఎదట ఎన్ని ఇద్దెలు చేసేవోడు? అదంతా ఇదివరకటిమాట. ఇప్పు డా కళేలేదు

తెల్లవారితే కనుమపండుగ. ఈ రాతిరికే నాగులమ్మతల్లి జాతర. ఊరంతా ఆదోలా ఉంది. ఎలాగో చీకటి పడింది. బడిచావడికాడ సొంబన్న అమ్మగరగకు ముత్తాబులు చేస్తున్నాడు. నెమ్మదిగా జనం రావటం మొదలుపెట్టారు. ప్రతివారు రాకూడదనుకుంటూనే వచ్చారు. ఈ రాతిరి జాతరలో ఏవో ఇద్వారం జరుగుద్ది. అది తనూ చూడాల. ప్రతివాళ్లూ కాపుదలకి ఓ కత్తి తెచ్చి దాచిపెట్టు కున్నారు. ఆడవాళ్ళు సన్నబియ్యం వండి బుట్టలలో పెట్టుకొని, పసుపురాసిన కొత్తకుండలనిండా కల్లు పోసితెచ్చారు. మొగాళ్ళు అరకోళ్ళకీ, నల్లమేకలకీ పసుపుదారాలు ఏపరొట్టా గట్టి వెంట పెట్టు కొచ్చారు.

కాగడాలు ఎలిగిపోతున్నాయి. మంటేసి కాపుచేసిన మాదిగడప్పులు మోగిపోతున్నాయి. పిల్లలు ఈలలు వేసి గోలచేస్తున్నారు. గణాచారిసొంబన్న నాగులమ్మ గరగను నెత్తిన పెట్టుకున్నాడు. ఊరేగింపు నెమ్మదిగా కదిలింది. ముందుకెళ్లే ఊరేగింపును చూసి ఈరయ్య తాత కళ్లలో నీళ్ళు తిరిగాయి. అది ఎవరూ చూడనే లేదు. అర్ధరాతిరి వరకూ అమ్మ ఊరంతా తిరుగు తుంది. ఆ పైన గుడికాడ కెళ్లినాక అమ్మకు బలులు మొదలవుతాయి. తొలికోడి కూసినేళకి అంతా ముగిసిపోవాల. అది తరతరాల ఆచారం.

జనం మధ్యన అంతా నాటువాసన. మాదిగడప్పులు పెళపెళమంటూంటే మధ్యమధ్య గరగనెత్తుకున్న సొంబన్న శివమెత్తిపోతున్నాడు. పక్కనున్నవాళ్ళు కోడిపిల్లలను అందిస్తుంటే పటేమని కొరికి తల ఒక పక్కా మొండెం ఒక పక్కా పడేస్తున్నాడు. ఊరేగింపు మంచి రసపట్టున పడింది.

మల్లయ్య మందిరం (శ్రీశైలం)

ఫోటో—యు. రంగా (కర్నూలు)



సంబరం ఊది మలుపు తిరిగి రామినాయుడి ఇల్లు చేరుకుంది. అక్కడ రామినాయుడితో సహా ఇరవయి మంది వచ్చి సంబరం జనంతో కలిసి పోయారు. సివాద్రిని చూసినోళ్ల గుండెలు దిగజారి పోయాయి. కళ్ళనిప్పులు చెరుగుతున్నాయి. ఒక చేతిలో బలిపోతు, మరొక చేతిలో బాణాకర్రా ఉన్నాయి. ముగాళ్ళందరి దగ్గరా ఆయుధాలు. ఎవరినోటా మాటలేదు. జనం ముందుకు కదిలారు.

నిశిరాత్రి కావస్తూంది. ఊరేగింపు ఊరుల్ని దాటి ఎంకినాయుడి ఇల్లు చేరింది. అక్కడ మరో పది మంది సంబరంలో కలిసిపోయారు. ఎంకినాయుడి బలిపోతు గంగులుచేతిలో ఉంది. గంగులుకళ్ళు జనంలో చంద్రం కోసం వెదుకుతున్నాయి. తాగిన మైకంలో భయంకరంగా ఉన్నాడు. ఊరేగింపు మళ్లీ కదిలింది. అంతా గంభీరంగా ఉంది. ఎవరూ ఏమీ మాటలాడటంలేదు. అందరి చేతులూ వేట మీదనో వేసి ఉంచారు.

• • • •

చంద్రం సంబరానికి వెళ్ళలేదు. కాళింది కనబడక ఎలాగో ఉంది. ఊరంతా తల్లిగుడికాడ ఉంది. కాళిందిని చూడటానికి చక్కని సమయం. ఒక్క సెఇం కూడా ఆలస్యం చెయ్యకూడదు. చటుక్కున లేచి పచ్చులబాకు పక్కన చెక్కుకున్నాడు. ఇనురినురుగా ఈదిమలుపు తిరిగి ఎంకినాయుడి ఇల్లు చేరుకున్నాడు. ఎవరూ లేరు. ఒక్క ఉదుటున గోడదూకి లోని కెళ్ళాడు. కాళింది దీపందగ్గిర కూర్చుని ఏడుస్తూ ఉంది. చంద్రం కాళింది రెండు భుజాలూ పట్టు కొని బలంగా కౌగలించుకొన్నాడు. మావను చూసిన కళ్ళు మిలమిలా మెరిశాయి.

"మళ్లా నిన్ను చూస్తాననుకోలేదు మావా." కాళింది వెక్కివెక్కి ఏడుస్తూంది.

"నేనుండగా నీ కెందుకు భయం కాళిందీ?"

"ఆళ్లందరూ నిన్ను చంపేస్తారనుకున్నా. కర్రలతోటీ, కత్తులతోటీ వెళ్లారు."

"అయితే ఈ సమయాన గుడిముందు గొప్ప ఘోరమే జరుగుద్ది."

"నువు వెళ్లొద్దు మావా! ఆళ్ళు ఎములోళ్ళు!"


"కాళిందీ, నువ్వు యీ మాటలనేది? నాగులేటి ఒడ్డున నాగులతో ఆడుకొనే నీకా భయం? మనం ఎల్లితీరాల. ఎన్ని తలలు ఎగిరిపోతాయో నీకు తెలవదు."

కాళింది ఏదో చెప్పబోతుంది, మావఇనే ఇదిలో లేడు. కాళింది చెయ్యి పట్టుకొని నాగులమ్మ గుడి వైపు పరుగుతీశాడు.

• • •

ఊరేగింపు ఊరంతా తిరిగి నాగులమ్మ గుడి చేరేసరికి సగంపైన రాత్రి గడిచిపోయింది. గుడి తలుపులు తెరిచి సొంబన్న అమ్మవిగ్రహానికి కొత్త బట్టలు కట్టాడు. నుదుటన అరచేయంత ఎర్ర కుంకుమ దిద్దాడు. గుడిముందు ముగ్గువేసి, కొత్త చాపమీద నైవేద్యం కూడంతా రాశిపోశాడు. రాశి మధ్యన పిండి దొత్తిలో పెద్దజ్యోతి ఎలిగించాడు. ఓ మూలన కడివెడు కల్లు, మరో మూలన తాటి కాయంత పులగంముద్దా పెట్టాడు. కణకణలాడే

# ఆధార స్తంభాలు లేని హౌరా వంతెన



హౌరా మునిసిపాలిటీని, కలకత్తా మహానగరాన్ని కలిపే హుగ్లీనదిపై గల వంతెన హౌరావంతెనగా ప్రసిద్ధికెక్కింది. ఇది ప్రపంచంలోని పెద్ద వంతెనలలో ఒకటి. ఈ వంతెనకు క్రింద ఆధారస్తంభాలు లేకపోవడం విశేషం. ఈ వంతెనకు రెండువైపులా [illegible] కనిపిస్తున్నా, మధ్య ఆధారం లేక, గాలిలో వేలాడుతున్నట్లు కనిపిస్తుంది.

పూర్వం హుగ్లీనదిపై ఒక చిన్న వంతెన ఉండేది. ప్రస్తుతమున్న వంతెనను 1874 లో నిర్మించారు. పాత వంతెన [illegible] సరిపోక [illegible]. అప్పటి రాకపోకల రద్దీ ఎక్కువైన కారణంగా, కొత్త వంతెన నిర్మాణానికి

**సి. వి. కె. మూర్తి**

రెండల్, పామ్మర్, ట్రిటాన్ అనే బ్రిటిష్ ఇంజనీర్లు నమూనా వేశారు. దీని నిర్మాణం ఎనిమిది సంవత్సరాలు సాగింది. హౌరావంతెన పొడవు 2150 అడుగులు. దీని నిర్మాణానికి 26,500 టన్నుల ఉక్కు, ఇనుము ఉపయోగించారు. ఎంత పెద్ద తుపానులు వచ్చినా అపకారం జరగని విధంగా, శాస్త్రోక్తంగా దీని నిర్మాణం జరిగింది. ★

నిప్పులమీద గుప్పెడు గుగ్గిలం వేశాడు. తాడెత్తున లేచింది పొగ. కాగడాల ఎలుగులో నాగులమ్మ మొగం ఎలిగిపోతూంది. కళ్ళు పెద్దపెద్ద జ్యోతుల్లా ఉన్నాయి. పక్కన నాగులేటిఘోష భయంకరంగా ఉంది.

"తొలి కోడికూసేఏళకి బలంతా అయిపోవాల. తీసుకురండి బలిజీవాలని" అన్నాడు సాంబయ్య. చాకలి తిరపడు తొడుగునుండి బలిజీవాలను నరికే ఇమ్మకత్తి తీసి గుడిముందు బలిపీఠందగ్గిర తయారుగా చూస్తున్నాడు.

సివాద్రి ఓసారి జనంవైపు భయంకరంగా చూసి పకిలించి రామినాయుడి బలిపోతును గుడిముందుకు లాగాడు. సివాద్రి మనిషి మనిషిలో లేడు. ఊగిపోతున్నాడు.

చాకలి తిరపడు "బలి బలోయి బలి! నాగులమ్మ తల్లోయి, రామినాయుడి దొర బలి. ఆ అయ్యనిగాయి చల్లని తల్లి" అంటూ విమ్మకత్తి పైకెత్తాడు.

అంతే. మెరుపులామెరిసి గుడిముందుకు గంగులు దూసుకువచ్చి "ఆగే హే" అని పులిలాగ లరిచాడు "ముందర మా ఎంకినాయుడి దొర పోతే తెగాల. ఏటేటా మా నాయుడిపోతే ముందు తెగటానికి ఈ ఊరు అడబ్బగంటా, ఈ గుడి అల్లమ్మముల్లా." మనిషి తూగిపోతున్నాడు. "మళ్ళి చెబుతుండాను ముందు మా ఎంకినాయుడిపోతే బలిగావాల. లేదంటే ఈ వేళ పుచ్చెతెగిరిపోతాయి! అడ్డమొచ్చినోళ్ళ రకతం తాగుతా" నంటూ పోతును గుడిముందుకులోసి [illegible] పట్టాకత్తి చర్రున లాగాడు.

ఆ మాటతో సివాద్రి [illegible]. "ఎవర్రా ఏదిగూత కూసింది? [illegible] నీ అబ్బతరంకూడా కాదు! ముందు నీ దొరపోతు కాదురా నీ దొర తలే తెగుద్ది!" అంటూ సివాద్రి విమ్మకత్తి తళుక్కుమనిపించి ఒక్క గంతేసి "బలి బలో" అంటూ జనంమధ్యన సర్రుసర్రున దూసుకుపోయాడు!

"అయ్య బాబోయి! ఎంకినాయుడి తల ఎగిరిపోయింది!" ఎవరో వెర్రికేక వేశారు. జనంలో కళ్ళన్నీ అటు తిరిగి చూసేసరికి ఎంకినాయుడితల నైవేద్యం కుప్పమీద నాలిక చాసుకొని గుడ్లు పైబెట్టి పడింది!

"ఓలమ్మో పచ్చిరకతం!" ఆడోళ్ళ శోకాలు మిన్నుముట్టాయి. ఎంకినాయుడి మొండెంనుండి చిమ్ముతున్న ఏడిరక్తం అమ్మపాదాలను తాకుతూంది!

మరక్షణంలో గంగులు వాగమయిపోయాడు "కుక్కల్లారా, నా దొరని చంపుతారా? రకతానికి రకతం తాగుతా, ఈ దెబ్బతో రామినాయుడి వంశం సరవనాశనం!" అంటూ పట్టాకత్తి సర్రునలాగి కాళిందిని వెంటపెట్టుకొచ్చే చంద్రందంమావకు గురిచూసి రంయిమని విసిరేడు!

మరక్షణంలో జరగబోయేదేమిటో రామినాయుడికి అర్థమయింది. రెండడుగులు పక్కకు జరిగి కత్తికి అడ్డు నిలిచాడు. అంతే. కనురెప్పపాటులో మావ గుండెలకు గురిపెట్టిన కత్తి రామినాయుడి నల్ల గుండెలలో దిగబడిపోయింది. వేటుతిన్న నాయుడు కుప్పలా కూలిపోయాడు. వెచ్చటిరక్తం పొగలు కక్కుతూ చిమ్ముతూంది. చిందిన రక్తం పక్కనే ఉన్న నాగులేటిలో పడుతూంది. నాగులేటినీరు ఎర్రబారింది.

జనంలో కలకలం బయలుదేరింది. పెద్దబొమ్మా. రెండు ముఠాలు భయంకరంగా కొట్లాడుతున్నాయి. జనం చికాచికలయిపోతున్నారు. ఆడోళ్ళూ, పిల్లలూ చెట్టుకొకళ్ళూ పుట్టకొకళ్ళుగా చెదిరిపోతున్నారు!

"ఆగండి!" చంద్రందంమావ కేకకు కొండ బద్దలయినట్లుగా ఉంది. "ఇక ఈ బలి చాలు!" నెమ్మదిగా అన్నాడు గుంపు చల్లారింది. చుట్టూచూశాడు. అయ్య గుండెలనుండి రక్తంఇంకా సయ్యిన చింది నాగులేటిలో పడుతూనే ఉంది. అమ్మవిగ్రహం చూశాడు. ఎంకినాయుడి వేడిరక్తంతో అమ్మపాదాలు తడిశాయి.

ఆ దృశ్యం చూసిన కాళింది కెవ్వున అరిచి మావ గుండెల కతుక్కుపోయింది. మావ కాళిందిని గుండెల కదుముకున్నాడు. ఇద్దరూ అమ్మ పాదాలముందు వాలిపోయారు. ఊరంతా ఏకమయి వాళ్ళవెనక నిలిచింది.

ఆ సమయాన, ఆకాశంలో నక్షత్రాలు మిలమిలా మెరిశాయి. ఎప్పుడూ ఏడుస్తూండే నాగులేరు వేడి రక్తంతాగి ఎగిరెగిరి పడుతూంది. గలగలమని విరగబడి లేచింది! ఉరకలతో నురుగులు కక్కుతూ పరవళ్ళు తొక్కింది. పరవశించి పొంగిపోయింది. పొంగి విసురుగా వచ్చి నాగులమ్మపాదాలు తొక్కింది. పాదాలు తడిసిన ఆ అమ్మముఖం ప్రశాంతంగా ఉంది. ఊరునంతా దీవిస్తున్నట్లుంది. చూసినవాళ్ళ మనస్సులు చల్లబడినాయి. మళ్ళా నాగులేరు గలగలమని విరగబడింది. ఆ గలగలలు వింటూంటే నాగులేరు విరగబడి నవ్వుతున్నట్లే ఉంది. నిజంగా నాగులేరు నవ్వింది!

ఎక్కడో తొలికోడి కూసింది.

**కూరాన ఈరయ్య తాత పదం [illegible]!** ★